ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.02.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి **Narendra Modi** ఈరోజు న్యూఢిల్లీలోని Bharat Mandapamలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించారు.
2. కంటెంట్ క్రియేటర్ల సృజన ఆధారంగా పని చేసే డిజిటల్ అర్థ వ్యవస్థ క్రియేటర్ ఎకానమీకి పటిష్టమైన డిజిటల్ మౌలిక వసతులు, నైపుణ్యాలు అందిస్తున్నామని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి **Ashwini Vaishnaw** ఈరోజు చెప్పారు.
3. దేశవ్యాప్తంగా లక్ష 80 వేలకుపైగా Ayushman Arogya Mandirలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ స్థాయిలో డిజిటల్ వేదికల ద్వారా అనుసంధానం అవుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
4. T20 క్రికెట్ ప్రపంచ కప్‌లో ఈరోజు గ్రూప్ D మ్యాచ్‌లో ఆఫ్ఘానిస్తాన్ ఐదు వికెట్ల తేడాతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)పై విజయం సాధించి, టోర్నమెంట్‌లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది.

**PM AI IMPACT EXPO**

ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 ఈరోజు దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైంది. అభివృద్ధి చెందుతున్న దేశంలో నిర్వహిస్తున్న తొలి గ్లోబల్ కృత్రిమ మేధస్సు ( AI) సదస్సు ఐదు రోజుల పాటు జరుగుతుంది. ఈ సదస్సు ద్వారా , ప్రపంచ స్థాయి AI సహకారంలో భారత్ సమన్వయకర్తగా భాగస్వామిగా తన పాత్రను బలోపేతం చేస్తోంది. Ai రంగంలో ఉమ్మడి ప్రమాణాలు , సహకారం, ప్రజా ప్రయోజనాల కోసం విస్తృతంగా అమలు చేయగల పరిష్కారాలకు అవకాశం కల్పిస్తుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు వందకు పైగా దేశాలకు ఆహ్వానాలు పంపించగా, రెండు లక్షలకు పైగా ప్రజలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఫ్రాన్స్ , బ్రెజిల్, స్పెయిన్, స్విట్జర్లాండ్ శ్రీలంక దేశాధ్యక్షులు , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన అబుదాబి యువరాజు, అలాగే నెదర్లాండ్స్, మారిషస్ భూటాన్ ప్రధాన మంత్రులు సహా ఇరవై దేశాల ప్రపంచ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. కార్యక్రమ ప్రారంభ సందర్భంగా ప్రధాన మంత్రి **Narendra Modi** సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో , ఈ సదస్సు దేశ విజ్ఞాన సాంకేతిక రంగాలలో వేగంగా పురోగమిస్తున్నదానికి నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధికి భారత్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఈరోజు న్యూఢిల్లీలోని Bharat Mandapamలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించారు. మోదీ ఎక్స్‌పోలోని వివిధ స్టాల్స్‌ను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రి **Ashwini Vaishnaw**, అలాగే ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ తల్లలోల మంత్రి **Jitin Prasada** పాల్గొన్నారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026, భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌తో పాటు ఫిబ్రవరి 20 వరకు జరుగుతుంది.

ఈ ఎక్స్‌పోలో విధానం అమలు, ఆవిష్కరణ విస్తరణ, సాంకేతికత సాధారణ పౌరుడి జీవితం కలిసే వేదికగా, ఏఐ వినియోగాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించనున్నారు. 70 వేల చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో 10 arena లుగా విస్తరించిన ఈ ఎక్స్‌పోలో ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు పరిశోధనా సంస్థలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ భాగస్వాములు పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో 13 దేశాల పవిలియన్లు కూడా ఉన్నాయి. ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, సెర్బియా, ఎస్టోనియా, తజికిస్తాన్ ఆఫ్రికా దేశాల పావిలియన్లు ఏర్పాటు చేశాయి. ఈ ఎక్స్‌పోలో పీపుల్, ప్లానెట్ ప్రోగ్రెస్ అనే మూడు ఇతివృత్తాలుగా విభజించి, 300కు పైగా ఎంపిక చేసిన పావిలియన్లు ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ స్థాయి విస్తృత జనాభా అవసరాలకు అనుగుణమైన పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్న 600కు పైగా ప్రతిభావంతమైన స్టార్టప్‌లు ఇందులో పాల్గొంటున్నాయి. ఇవి ఇప్పటికే అమలు చేస్తున్న పరిష్కారాలను ప్రదర్శనలో ఉంచాయి.

Nsd

REV VAISHNAW - AI IMPACT SUMMIT:

కంటెంట్ క్రియేటర్ల సృజన ఆధారంగా పని చేసే డిజిటల్ అర్థ వ్యవస్థ క్రియేటర్ ఎకానమీకి మన దేశంలోని పటిష్టమైన డిజిటల్ మౌలిక వసతులు నైపుణ్యంతో కూడిన జనాభా బలాన్ని అందిస్తున్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి **Ashwini Vaishnaw** ఈరోజు చెప్పారు. AI Impact Summit 2026 సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ( AI) వివిధ రంగాల్లో కలిగిస్తున్న పరివార్తనాత్మక ప్రభావాన్ని ప్రస్తావించారు. సాంకేతికతకు కొన్ని ప్రమాదాలు కూడా

ఉంటాయని, AI కు అనుకూల ప్రతికూల ప్రభావాలు రెండూ ఉంటాయని ఆయన హెచ్చరించారు. AI ప్రయోజనాలను గరిష్టం చేసి, దుష్ప్రభావాలను నియంత్రించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

Nsd

JITIN PRASADA - AI SUMMIT:

ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి **Jitin Prasada** మాట్లాడుతూ, భారతదేశంలో AI ఇంపాక్ట్ సమ్మిట్ నిర్వహించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. Bharat Mandapam, న్యూఢిల్లీ లో జరిగిన “AI ఫర్ ఎడ్యుకేషన్” సెషన్‌ను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం ఆయన ఈ విషయాన్ని చెప్పారు.

(బైట్ - జితిన్ ప్రసాద)

Nsd

HEALTH MINISTRY - AI SUMMIT:

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో AI Impact Summit 2026 సందర్భంగా “ప్రజా ఆరోగ్య వ్యవస్థ కోసం AI విస్తరణ: పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం” అనే అంశంపై ఉన్నత స్థాయి చర్చా కార్యక్రమం నిర్వహించింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ, జాతీయ ఆరోగ్య విధానం దేశంలోని ప్రతి పౌరుడికి అత్యున్నత స్థాయి ఆరోగ్యం శ్రేయస్సు సాధించాలనే

నిర్దేశించిందని గుర్తుచేశారు. Ayushman Bharat Digital Mission డిజిటల్ ప్రజా ఆరోగ్య మౌలిక వసతిగా అభివృద్ధి చెందిందని, 859 మిలియన్లకు పైగా ABHA ఖాతాలు 878 మిలియన్లకు పైగా ఆరోగ్య రికార్డులతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష 80 వేలకుపైగా Ayushman Arogya Mandirలు కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ స్థాయిలో డిజిటల్ వేదికలను సమగ్రపరుస్తున్నామని ఆమె చెప్పారు.

Nsd

SHAH-MANTHAN MEETING:

సహకార శాఖ మంత్రి **Amit Shah** రేపు గాంధీనగర్‌లో రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల సహకార మంత్రుల ఉన్నతస్థాయి 'మంథన్' సమావేశానికి అధ్యక్షత వహించనున్నారు. ఈ వేదిక ద్వారా మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష, పురోగతి అంచనా, రాష్ట్రాల ఉత్తమ పద్ధతులు అనుభవాల పరస్పర పంచుకోవడం, అలాగే భవిష్యత్తు కోసం సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని సహకార మంత్రిత్వ శాఖ ప్రకటన తెలియచేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునివ్వాలనే లక్ష్యంతో 2 లక్షల కొత్త బహుళార్థ ప్రాథమిక వ్యవసాయ రుణ సహకార సంఘాలు, పాల మత్స్య సహకార సంఘాల స్థాపనలో సాధించిన పురోగతిపై చర్చలు జరగనున్నాయి.

Nsd

**WPI-January 2026:**

భారతదేశంలో 2026 జనవరిలో టోకు ధరల సూచీ ఆధారంగా నిర్ధారించే ద్రవ్యోల్బణం పెరుగుదల నమోదు చేసింది. వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (WPI) ఆధారంగా వార్షిక ద్రవ్యోల్బణ రేటు 2026 జనవరిలో 1.81 శాతంగా నమోదైంది. హోల్ సేల్ ద్రవ్యోల్బణం పెరగడానికి ప్రధానంగా ప్రాథమిక లోహాల తయారీ, ఇతర తయారీ రంగాలు, ఆహారేతర వస్తువులు, ఆహార పదార్థాలు వస్త్రాల ధరలు పెరగడం కారణమయ్యాయి. అయితే, ఇంధనం విద్యుత్ విభాగంలో ద్రవ్యోల్బణం తగ్గింది.

Nsd

CAQM-STATUTORY DIRECTION:

పంట కోత సీజన్‌లో గోధుమ మిగులు అవశేషాలను కాల్చడాన్ని నిరోధించాలని వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (**Commission for Air Quality Management**) ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని వివిధ రాష్ట్రాలకు ఆదేశాన్ని జారీ చేసింది. పంజాబ్, హర్యానా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

Nsd

REV. EVE CRICKET - T20 WORLD CUP:

**T20 Cricket World Cup** పోటీలో కోలకతా లోని ఈడేస్ గార్డెన్స్ లో జరిగిన గ్రూప్ క మ్యాచ్ లో **England Italy**ని **24** పరుగుల తేడాతో ఓడించింది. **203** పరుగుల

**విజయలక్ష్యాన్ని ఛేదిస్తూ Italy 178 కి ఆల్ అవుట్ అయింది.** అంతకు ముందు , గ్రూప్ D మ్యాచ్‌లో ఆఫ్ఘానిస్తాన్ ఐదు వికెట్ల తేడాతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ( UAE)పై విజయం సాధించి, టోర్నమెంట్‌లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్ న్యూఢిల్లీలోని Arun Jaitley Stadiumలో ఈ మధ్యాహ్నం జరిగింది. గ్రూప్ Bలో ఆస్ట్రేలియా ఆతిథ్య జట్టు శ్రీలంక మధ్య మ్యాచ్ ఈ సాయంత్రం 7 గంటలకు Pallekele International Cricket Stadiumలో ప్రారంభమవుతుంది.

nsd

**SANJIO** **EP-I**
**16.02.26**

**PM AI IMPACT EXPO**

Prime Minister Narendra Modi today inaugurated the India AI Impact Expo at Bharat Mandapam in New Delhi. Mr Modi also visited different stalls at the Expo. Electronics and IT Minister Ashwini Vaishnaw and Minister of State for Electronics and IT Jitin Prasada were also present on the occasion. The India AI Impact Expo 2026 is being held till 20th February, alongside the India AI Impact Summit at Bharat Mandapam. The Expo will serve as a national demonstration of AI in action, where policy meets practice, innovation meets scale, and technology meets the everyday citizen.

Spread across 10 arenas covering more than 70 thousand square metres, the Expo has brought together global technology firms, startups, academia and research institutions, Union Ministries, State Governments, and international partners. The Expo also features 13 country pavilions, showcasing international collaboration in the AI

ecosystem. These include pavilions from Australia, Japan, Russia, United Kingdom, France, Germany, Italy, Netherlands, Switzerland, Serbia, Estonia, Tajikistan and Africa.

The Expo is hosting over 300 curated exhibition pavilions and live demonstrations, structured across three thematic chakras - People, Planet and Progress. The Expo is featuring over 600 high-potential startups, many of them building globally relevant and population-scale solutions. These startups will demonstrate working solutions that are already deployed in real-world settings.

<><>Anupam/Ph/Suparna/1844 hrs

**SANJIO EP-II 16.02.26**

**EVE CRICKET - T20 WORLD CUP RESULT**

**In Men's T20 Cricket World Cup, England defeated Italy by 24 runs in a Group C match at Eden Gardens in Kolkata. Chasing the target of 203 runs set by England, Italy were all out for 178 for 20 overs. Electing to bat first, England had posted 202 for seven in stipulated 20 overs.**

**Earlier,** Afghanistan pulled off a five-wicket victory over the United Arab Emirates (UAE) in a Group D clash to register their first win of the tournament at the Arun Jaitley Stadium in New Delhi this afternoon. Chasing a target of 161 runs, Afghanistan overhauled the score posting 162 runs for the loss of five wickets in 19.2 overs. Put in to bat first, UAE scored 160 runs for the loss of nine wickets in stipulated 20 overs. For Afghanistan, Azmatullah Omarzai played a match-winning unbeaten knock of 40 runs off 21 balls while chasing after achieving impressive bowling figures of 15 for 4 wickets.